RNI NO.TELTEL/2023/90455

TV 4 తెలుగు

రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
7382966665
7382566600

# మన ప్రజాప్రతినిధి
దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 123 మంగళవారం ఫిబ్రవరి 25 2025, పేజీలు - 4 వేల:2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

# చిన్న మైల్... పెద్ద విజయం






## • పట్టభద్రులంతా చిన్నమైల్ వైపే..
## • ప్రతిపక్షాల మాయ మాటలు నమ్మం
## • స్పష్టం చేస్తున్న పట్టభద్రులు
## • అంజిరెడ్డి విజయం నల్లేరుపై నడకే

**సిద్దిపేట మిర్రర్ ప్రతినిధి (సిద్దిపేట):** ఎన్నికలేవైనా విజయం మాత్రం బీజేపీదే అన్నట్టు ప్రతి ఎన్నికల్లోనూ బీజేపీ అభ్యర్థులు గత సంవత్సర కాలంగా దేశ వ్యాప్తంగా అఖండ విజయం సాధించడం చూస్తూనే ఉన్నాము. ఇదే కోవలో త్వరలో రాష్ట్రంలో జరగనున్న టీచర్ ఎమ్మెల్సీ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ బీజేపీ అభ్యర్థులే విజయం సాధిస్తారని అంతా బహిరంగంగానే అనుకుంటుండడం బీజేపి బలపరిచిన అభ్యర్థుల గెలుపు నల్లేరుపై నడకే అన్నట్టుగా ఉందని చెప్పుకోవచ్చు. అయితే ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ పట్టభద్రుల అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ తరుపున బరిలో నిలిచిన చిన్న మైల్ అంజిరెడ్డి మాత్రం పెద్ద విజయమే అని ముందుగానే స్పష్టం అవుతున్నట్లు సంకేతాలు కనిపిస్తున్నాయి. –








**పట్టభద్రుల ఆకర్షణ** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పాలనలో విఫలమైన విధానాలను పట్టభద్రుల్లోకి తీసుకువెళ్తూ తనను గెలిపించినట్లయితే చేసే కార్యక్రమాలను అంజిరెడ్డి పట్టభద్రులకు స్పష్టంగా వివరించి తన బలాన్ని పెంచుకున్నారనే చెప్పుకోవచ్చు. నిరుద్యోగులకు ఉపాధి కల్పన, విద్యార్థులకు స్టేషనరీ, ఉపకార వేతనాలు, ప్రభుత్వ బడుల్లో మౌలిక సదుపాయాల కల్పన, రూ. 60 లక్షల విలువైన ల్యాబ్స్ సౌకర్యం, ఎస్.ఆర్. ట్రస్టు ద్వారా ఉచిత నీటి సదుపాయం, ఆర్.ఓ.ప్లాంట్లను ఏర్పాటు చేసి 24 గంటల పాటు నీటి సదుపాయం, అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు రూ. 40 లక్షలకు పైగా నష్ట పరిహారం, ఆటో డ్రైవర్లకు, పేదలకు ఉచితంగా భీమా సదుపాయం కల్పించనున్నారు. ఇవే కాకుండా మరిన్ని పథకాలతో పట్టభద్రులను ఆకట్టుకుంటూ, పార్టీ శ్రేణులకు తనదైన శైలిలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ కార్యకలాపాలను సంస్థాగతంగా నిర్వహిస్తూనే పార్టీ తరుపున ప్రచారం నిర్వహించారు. నేడే ఎన్నికల ప్రచారానికి చివరి రోజు కావడంతో బీజేపీ శ్రేణులు తీవ్రంగానే ప్రచారం చేశారు. దీంతో పట్టభద్రులు అందరూ చిన్నమైల్ వైపే మళ్ళినట్లు సమాచారం. –

**పట్టభద్రులంతా చిన్నమైల్ వైపే..** ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీ.ఆర్.ఎస్. బరిలో లేకపోవడంతో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్యే పోటీ తీవ్రంగా మారిందని చెప్పుకోవచ్చు. అయితే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల్లో పాలనలో విఫలమైందని, ప్రభుత్వ పథకాల అమలులో పూర్తిగా విఫలమైందని అభ్యర్తుల్లోకి బలంగానే తీసుకు వెళ్ళారు. దీంతో పట్టభద్రులంతా తమ సమస్యల పరిష్కారం కేవలం బీజేపీ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుపుతోనే సాధ్యమని భావిస్తున్నట్లు సమాచారం. దీనికి తోడు మెదక్, కరీంనగర్ ఎంపీ స్థానాల్లో బీజేపీ పార్టీ అభ్యర్థులు రఘునందన్ రావు, బండి సంజయ్ లు గెలవడం, వీరిలో బండి సంజయ్ కేంద్రంలో సహాయ శాఖ మంత్రిగా ఉండడం, రఘు నందన్ రావు రాష్ట్రంలో కీలక నాయకుడిగా ఉండడం, ఎన్నికలు జరిగే ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ పట్టభద్రుల అసెంబ్లీ స్థానాల్లో మంచి పట్టు ఉండడం చిన్నమైల్ అంజిరెడ్డికీ కలిసి వచ్చే అంశంగానే చెప్పుకోవచ్చు. అంతే కాకుండా పట్టభద్రులంతా తమ పూర్తి మద్దతు మాత్రం అంజిరెడ్డికే అని స్పష్టం చేసినట్లు సమాచారం. దీంతో అంజిరెడ్డి గెలుపు నల్లేరుపై నడకే అని, బీజేపి గెలుపు మరోసారి పునరావృతం కానుందని చెప్పుకోవచ్చు. కాగా నేడే ప్రచారానికి చివరి రోజు కావడంతో అభ్యర్థులను పార్టీ శ్రేణులతో కలిసి తనకే మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని చేసిన ప్రయత్నం సఫలీకృతం అవుతుందని స్పష్టమైందని చెప్పుకోవచ్చు